27.02.2020

అమరావతి

# ఆరోగ్యశాఖపై సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమీక్ష

- సమీక్షకు హాజరైన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఆళ్ళ నాని,వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు

## వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్

- రెండు వేల జనాభా ఒక యూనిట్‌గా తీసుకుని అక్కడి పరిస్థితులకు తగినట్లుగా విలేజ్ క్లినిక్ అందుబాటులో ఉండాలి : సీఎం
- ఏ సేవ అయినా డోర్ డెలివరీ చేసే కార్యక్రమం చేస్తున్నాం: సీఎం
- గ్రామ సచివాలయాలకు ప్రాధాన్యతనిస్తున్నాం: సీఎం
- వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లో 24 గంటలూ ఒక బియస్సీ నర్సింగ్ చదివిన నర్సింగ్ స్టాఫ్ అందుబాటులో ఉండాలి: సీఎం
- రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన అన్ని సేవలూ అందుబాటులోకి రాబోతున్నాయి: సీఎం
- మొత్తం కూడా ఒక ఎకో సిస్టమ్ లాగా ఉండాలి: సీఎం
- ప్రతీ గ్రామ, వార్డు సచివాలయం ఎక్కడైతే ఉంటుందో అక్కడ వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ అందుబాటులో ఉండాలి: సీఎం

- విలేజ్ క్లినిక్ రెఫరల్ పాయింట్‌లా ఉండాలి: సీఎం
- రోగి ఎవరొచ్చినా క్లినిక్ రెఫరల్ పాయింట్‌లా పనిచేయాలి: సీఎం
- మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ లా ఉండాలి: సీఎం
- రోగికి ఏదైనా జరిగితే వెంటనే అక్కడికి వెళ్తే ఉచితంగా వైద్యం అందుతుందనే విధంగా విలేజ్ క్లినిక్ ఉండాలి: సీఎం
- డబ్బు ఖర్చు కాకుండా వైద్యం ఉచితంగా అందే ప్రక్రియ: సీఎం
- బేసిక్ మెడికేషన్ ఇవ్వడమే లక్ష్యం: సీఎం
- ఎవరికైనా రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా వైద్యం చేయడం లక్ష్యం: సీఎం
- చిన్న చిన్న సమస్యలకు అక్కడికక్కడే చికిత్సలు, మందులు ఇవ్వడం, పెద్ద సమస్యలకు రెఫరల్ పాయింట్‌గా పనిచేయాలి: సీఎం
- ప్రతీ జిల్లాకు ఒక టీచింగ్ హస్పిటల్ ఉండాలి: సీఎం
- ప్రజలకు మెరుగైన వైద్యం అందడమే లక్ష్యంగా వైద్య, ఆరోగ్యశాఖ సేవలుండాలి: సీఎం
- మనం మంచి చేయాలనే ఉద్దేశ్యంతో ముందుకెళుతున్నాం, చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించి ముందుకెళ్ళాలి: సీఎం
- 25 పార్లమెంట్ నియోజకవర్గాల్లో 25 టీచింగ్ హాస్పిటల్స్ ఉండాలి: సీఎం
- 7 మెడికల్ కాలేజీలకు డిపిఆర్‌లు సిద్ధమవుతున్నాయని తెలిపిన అధికారులు: సీఎం
- టీచింగ్ ఆసుపత్రులకు అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ పక్కాగా ఏర్పాటుచేసుకోవాలి: సీఎం
- డాక్టర్లు, నర్సుల కొరత అధిగమించేందుకు జిల్లాకు ఒక టీచింగ్ హాస్పిటల్ ఉంటే ఈ సమస్యను అధిగమించవచ్చు: సీఎం

- ప్రతి టీచింగ్ హాస్పిటల్‌లో డెంటల్ ఎడ్యుకేషన్ కూడా ఉండాలి: సీఎం

"డాక్టర్ వైఎస్ఆర్ చిరునవ్వు"

- 1 నుంచి 6వ తరగతి చదివే విద్యార్థులకు ఉచిత దంత వైద్యం: సీఎం
- ప్రతీ విద్యార్థికి టూత్‌పేస్ట్, బ్రష్ ఉచితంగా ఇవ్వాలి: సీఎం
- పిహెచ్‌సీలలో డెంటల్ చెకప్ కూడా ఉండాలి: సీఎం
- 60 లక్షల మంది చిన్నారులను స్క్రీనింగ్ చేయడమే లక్ష్యం: సీఎం
- ఈ కార్యక్రమం ప్రారంభించేముందు పూర్తిగా అధ్యయనం చేయండి: సీఎం
- కంటివెలుగు కార్యక్రమం ఏ విధంగా జరుగుతుందో పరిశీలించండి: సీఎం
- కార్యక్రమం ప్రారంభించే ముందు పక్కగా ప్రణాళికలు సిద్ధం చేయండి: సీఎం
- కంటివెలుగు తరహాలో కార్యక్రమం సజావుగా సాగేలా ఉండాలి, ఎక్కడా అడ్డంకులు రాకూడదు: సీఎం
- అధికారుల మానిటరింగ్ అనేది నిరంతరం ఉండాలి: సీఎం
- ముందుగా 1 నుంచి 6 వ తరగతి విద్యార్థులకు ఈ కార్యక్రమం: సీఎం
- కంటివెలుగు కార్యక్రమం ఎలా జరుగుతుందని అధికారులను ఆరా తీసిన సీఎం
- అవ్వా తాతలకు కళ్ళద్దాలు ఇస్తున్నారా అని అధికారులను ఆరాతీసిన సీఎం
- జులై 8న డాక్టర్ వైఎస్ఆర్ చిరునవ్వు కార్యక్రమం ప్రారంభించండి :సీఎం